ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి సమస్యలను వివరిస్తున్న బలిజగూడ గ్రామస్తులు

బలిజగూడ భూ సమస్యను పరిష్కరించాలి

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతి

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 21 : మండలంలోని బలిజ గూడ గ్రామంలోని సర్వేనం 55, 56లో 60 సంవత్సరా లుగా పేద రైతులు వ్యవసాయం చేసుకుంటున్నా ఇప్పటి వరకు పహాణిలో చేర్చి పట్టా పాసుబుకులు ఇవ్వలేదని సర్పంచ్ బుర్ర వీరస్వామిగౌడ్ వేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పైపులైన్ వేసేందుకు, ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉదయం, సాయంత్రం వేళల్లో కల్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో వైస్‌ఎంపీపీ కొలన్ శ్రీధర్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్, బుర్ర ఐలయ్య, బల్లెపు సతీశ్, యు.రాజేశ్, పవన్, రమేశ్, ముత్యాలు, రాము ఉన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

తుర్కయాంజాల్ : సీఎం సహాయనిధి పేదలకు వరమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి బ్రహ్మణపల్లికి చెందిన మమత అనారోగ్యంతో నగరంలోని నిమ్స్ దవా ఖానలో చికిత్స పొందుతుంది. దవాఖాన ఖర్చుల కోసం మమత కుటుంబ సభ్యులు బ్రహ్మణపల్లి కాంగ్రెస్ నాయ కుడు కొంతం వెంకట్‌రెడ్డి(జానీ)దృష్టికి తీసుకొని వెళ్లగా, ఆయన ఎమ్మెల్యే సహకారంతో రూ.2 లక్షల 50 ఎల్‌వోసీ మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు అంజయ్య తదితరులు ఉన్నారు.

త్వరలో రహదారి విస్తరణ పనులు ప్రారంభిస్తాం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్, జనవరి 21: షాద్‌నగర్ పాత జాతీయ రహదారి విస్తరణ పను లను త్వరలోనే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. పాత జాతీయ రహదారిని ఆదివారం సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచందర్‌రెడ్డితో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా పాత జాతీయ రహదారి పూర్తిగా గుంతలమయంగా మార డంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, త్వరలోనే రహదారి విస్తరణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే పాత జాతీయ రహదారి విస్తరణ పనుల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిం దన్నారు. అనంతరం చౌడమ్మగుట్ట వీరాంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

పాత జాతీయ రహదారిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచందర్‌రెడ్డి

బీఆర్ఎస్ నాయకుడికి మాజీ మంత్రి పరామర్శ

ఆమనగల్లు, జనవరి 21: మాడ్గుల మండలం ఆవురుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వట్టెం శ్రీనివాస్‌రావు మాతృమూర్తి జానకమ్మ మరణించింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం గ్రామానికి చేరు కొని జానకమ్మ భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు శ్రీని వాస్‌రావు, మురళీధర్‌రావును వారు పరామర్శించారు. మాజీ మంత్రి వెంట నాయకులు వెంకటే శ్వరరావు, లాలయ్యగౌడ్, సుభాశ్, శ్రీను, యాదయ్య, సుమన్, శివ, శ్రీకాంత్, రామచంద్రయ్య, అంజయ్య, వీరయ్య, రాజేశ్, మహేశ్, వెంకటనారాయణ, రాజు, నబీ, రవి ఉన్నారు.

నేడు లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు

లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం

కడ్తాల్, జనవరి 21: అయోధ్యలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠాపనోత్స వాన్ని పురస్కరించుకొని, సోమ వారం మండల కేంద్రంలోని లక్ష్మీచె న్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ భక్త బృందం తెలిపారు. ఉదయం ఐదు గంటలకు స్వామి వారికి అభిషేకం, 6 గంటలకు హన్ మాన్ చాలీసా పారాయణం, 10 గంటలకు ఆలయ ఆవరణలో భజన కార్యక్రమాలు, 12:25కి సీతారామ లక్ష్మణ, ఆంజనేయస్వామి వారి డోలారోహణం అయోధ్య నగరంలో నిర్వహించే పట్టాభిషేకం ఎల్‌ఈడీలో ప్రత్యక్ష ప్రసారం, మధ్యాహ్నం ఒంటి గంటకి అన్న ప్రసాద వితరణ, సాయంత్రం 5 గంటకు గ్రామంలో ఊరేగింపు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నాలని నిర్వాహ కులు కోరారు.

మండలంలో విరివిగా

'తెల్లకుసుమ'

■ పంట సాగుకు రైతుల ఆసక్తి ■ 1810 ఎకరాల్లో సాగు చేసిన అన్నదాతలు

2023-24లో 1810 ఎకరాల్లో సాగు చేసిన అన్నదాతలు

చేవెళ్ల రూరల్, జనవరి 21 : వానకాలం సీజన్ పూర్తవ్వడంతో రైతులు యాసంగి పనుల్లో నిమ గ్నమయ్యారు. ఈ సారి కురిసిన అకాల వర్షాలతో పంటల సాగులో ఇబ్బందులు పడ్డారు. మండల పరిధిలో రైతులు అధిక శాతం తెల్ల కుసుమ పంటను సాగు చేస్తున్నారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అన్నదాతలకు రైతుబంధు సాయం అందడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగు చేసుకున్నారు. ప్రస్తుతం రైతు బంధు కోసం ఎదురు చూస్తూ పెట్టు బడికి సతమతమవుతున్నారు.

గతేడాది తెల్ల కుసుమ సాగు 2186 ఎకరాలు..

గత సంవత్సరం 2022-23లో చేవెళ్ల మండలంలో తెల్ల కుసుమ సాగు విస్తీర్ణం 2186 ఎక రాలు అయితే, ఈ సంవత్సరం 2023-24 గాను 1810 ఎకరాల విస్తీర్ణంలో సాగవుతున్నది. అకాల వర్షాల కారణంగానే తెల్ల కుసుమ సాగు విస్తీర్ణం తగ్గిందని మండల వ్యవసాయ అధికారి తులసి పేర్కొన్నారు. గతంలో రైతులకు వాతావరణం సహకరించడంతో సాగు విస్తీర్ణం పెరిగిం దని తెలుపుతున్నారు.

వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలతో..

చేవెళ్ల మండల పరిధిలోని గ్రామాల రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహా లను పాటిస్తూ పంటలు సాగు చేస్తున్నారు. ఏ పంటలు ఏ సమయంలో వేయాలి.. ఎరువులు, రసాయన మందుల సమతుల్యత తదితర వాటిపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి రైతులు పంటలు పండించేలా ప్రోత్సహిస్తున్నారు. దీంతో రైతులు పంట బాగా పండించి అధిక దిగుబడుల సాధనలో వ్యవసాయ శాఖ కీలక భూమిక పోషిస్తున్నదనే చెప్పాలి.

చేవెళ్ల మండలంలో సాగవుతున్న తెల్ల కుసుమ పంటను పరిశీలిస్తున్న ఏడీఏ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి తులసి (ఫైల్)

అధికంగా తెల్ల కుసుమ సాగుకు మొగ్గు..

రైతులు యాసంగి సీజన్‌లో చేవెళ్ల మండల వ్యాప్తంగా మిగతా పంటలతో పోల్చితే అధికంగా తెల్లకుసుమ పంట సాగుకు మొగ్గు చూపుతున్నారు. 37 గ్రామ పంచాయతీల్లోని రైతులు 1810 ఎకరాల్లో ప్రస్తుతం తెల్లకుసుమ పంట సాగవుతున్నది. గత సంవత్సరంతో పోల్చితే ఈ సారి అకాల వర్షాల కారణంగా తెల్లకుసుమల సాగు విస్తీర్ణం తగ్గింది. వ్యవసాయ శాఖ తర పున వారికి అన్ని విధాలుగా అవగాహన కల్పిస్తూ తెగుళ్ల సోక కుండా సస్యరక్షణ చర్యలు చేపట్టి దిగుబడులు సాధించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. - తులసి, మండల వ్యవసాయ అధికారి, చేవెళ్ల

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

అపూర్వ సమ్మేళనం

మంచాల/ఇబ్రహీంపట్నం జనవరి 21: 35 ఏండ్ల తర్వాత బాల్యమిత్రులు ఒక్కచోట కలు సుకోవడం చెప్పలేనంత సంతోషం కలిగిం దని పూర్వవిద్యార్థులు అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం భారత్‌గార్డెన్‌లో మంచాలలో 1988-89లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు తమకు చదువు చెప్పిన గురువులైన ప్రహ్లాద్, మాధవరెడ్డి, నర్సింహా రెడ్డి, ఖాజాపటేల్, శివకుమార్‌లను ఘనంగా సన్మానించారు. అనంతరం అప్పటి తీపి జ్ఞాప కాలను గుర్తు చేసుకున్నారు. ముందుగా అమ రులైన గురువులు, తోటి స్నేహితులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్ర మంలో పూర్వ విద్యార్థులు మల్లేశ్, చక్రపాణి, నాగరాజుగౌడ్, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, శంక ర్‌దాస్, జంగారెడ్డి, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గణిత టాలెంట్ టెస్ట్‌లో రాణించడం అభినందనీయం

చేవెళ్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ టీనావతి

చేవెళ్లటౌన్, జనవరి 21 : విద్యార్థులు మండ లస్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్‌లో మొదటి ర్యాంక్ సాధించడం అభినందనీయ మని చేవెళ్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ టీనా వతి తెలిపారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వ హించిన మండల స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్‌లో మొదటి ర్యాంక్ సాధించిన చేవెళ్ల ఆదర్శ పాఠశాల విద్యార్థులను ప్రిన్సి పాల్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు సాయి, గాయత్రి, మధువర్దన్‌లు మండల స్థాయిలో మొదటి ర్యాంకులు సాధించగా, వర్షిత రెండవ ర్యాంకు సాధించి నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు ఉన్నారు.

రామ మందిర ప్రారంభోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

షాద్‌నగర్‌టౌన్, జనవరి 21: అయోధ్య రామ మందిర ప్రారంభో త్సవాన్ని పండుగలా జరుపుకొందా మని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి రమేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. నేడు శాంతియుత వాతావర ణంలో అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం కాబోతుంద న్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోని దేవాలయాల్లో ఉదయం 10గంటలకు పూజలు చేసి హనుమాన్ చాలీసా, శ్రీరామ భజనలు చేయాలన్నారు. అయోధ్య ప్రారంభోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటిపై భగత్ ధ్వజం ఎగురవేసి సాయంత్రం దీపాలను వెలిగించాల న్నారు.

శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠకు భారీ స్క్రీన్లు

పెద్దఅంబర్‌పేట, జనవరి 21 : అయోధ్యలో శ్రీరా ముడి ప్రాణప్రతిష్ఠ వేళ మున్సిపాలిటీలోనూ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎక్క డికక్కడ భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేస్తు న్నారు. ఎక్కువ మంది ఒకేచోట కూర్చుని ప్రత్యక్ష ప్రసారం ద్వారా శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షిం చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మున్సిపాలిటీలోని పెద్దఅంబర్‌పేట, కుంట్లూరు, తట్టిఅన్నారంతోపాటు అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని గౌరెల్లి తదితర గ్రామాల్లోనూ భారీ స్క్రీన్‌లు సిద్ధమవుతున్నాయి. గ్రామస్తులు, ప్రజాప్రతినిధులంతా కలిసి రాములోరి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వైభవంగా జరుపుకొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 1500 నుంచి 3000మంది కూర్చునేందుకు వీలుగా భారీ ఎత్తున టెంట్లు సిద్ధం చేస్తున్నారు. అన్నిచోట్ల అన్నదాన కార్యక్రమాలు చేసేం దుకు సన్నద్ధమవుతున్నారు. ఉదయం నుంచే భారీ బైక్ ర్యాలీలు నిర్వ హిస్తామని తట్టిఅన్నారం పరిధిలోని వివిధ వార్డు కౌన్సిలర్లు తెలిపారు.

స్వర్ణకారులు అన్ని రంగాల్లో రాణించాలి

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంజమూరు రాఘవాచారి

ఆమనగల్లు, జనవరి 21 : స్వర్ణకారులు విద్య, ఆర్థిక, రాజ కీయ సామాజిక రంగాల్లో ఎదగాలని స్వర్ణకార సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఇంజమూరు రాఘవాచారి అన్నారు. ఆదివారం ఆమనగల్లు స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో స్వర్ణకారుల సంఘం కుటుంబ సభ్యులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామదాసు లక్ష్మణాచారితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల స్వర్ణకార సంఘం అధ్య క్షుడు కానోజు రాము, ఉపాధ్యక్షుడు వివేకానందచారి, గౌరవ అధ్యక్షుడు బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి రవికిరణ్, కోశాధికారి జగదీశ్వరచారితో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్ర మంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేశ్‌చారి, సహాయ కార్య దర్శి పోతులూరి చారి, మండల సహాయ కార్యదర్శులు కిరణ్, రమణాచారి, కార్యవర్గ సభ్యులు మధుచారి, వెంకటేశ్, సురేశ్, సాంబమూర్తి, వెంకటేశ్, యాదగిరి, సుభాశ్, వెంకటేశ్, జగన్, రంగాచారి. గౌరవ సలహాదారులు రాజేశ్వరచారి, రామచంద్ర చారి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరం ఆలయంలో పూజలు

కడ్తాల్, జనవరి 21: ఉమామహేశ్వ రంలోని ఉమామహేశ్వరుడి ఆల యంలో ఆదివారం కడ్తాల్ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు స్వామి తీర్థప్రసాదాలను అందజేసి, శాలువాతో సన్మానించారు. జడ్పీటీసీ వెంట పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానా యక్, నాయకులు సూర్యానాయక్, జగన్‌నాయక్, ప్రకాశ్ ఉన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

శంకర్‌పల్లి, జనవరి 21 : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మాచన్నగారి రాఘు వేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం అయో ధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకుని ఆదివారం ఆయన మహా లింగాపురం గ్రామంలో శ్రీరామ యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతోనే సన్మార్గంలో నడుస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శ్రీరామ యాగంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి

గుంతలో పడి వ్యక్తి మృతి

శంకర్‌పల్లి, జనవరి 21: గుంతలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మోకిల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరి గింది. మోకిల ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. మండ లంలోని జనవాడ గ్రామంలో నివాసం ఉంటున్న చాకలి కృష్ణ (45) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. ఆది వారం ఉదయం బర్రెలకు నీరు తాగించేందుకు పక్కన ఉన్న జేసీబీ గుంతలలోకి తీసుకెళ్లాడు. ఇదే క్రమంలో కృష్ణ ప్రమాదవశాత్తు గుంతలో పడి మరణించాడు. కుమారులు తండ్రికి భోజనం ఇవ్వ డానికి వచ్చి చూస్తే గుంతలో మృతు డిగా పడి ఉన్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నట్లు పోలీసులు తెలిపారు.

గురుకుల ప్రవేశానికి 23లోగా దరఖాస్తు చేసుకోండి

యాచారం, జనవరి 21 : ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ఈనెల 23లోపు దరఖాస్తు చేసుకోవాలని శంషాబాద్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యాదయ్య ఆదివారం ఓ ప్రకట నలో పేర్కొన్నారు. ప్రవేశానికి ప్రభుత్వం గడువు పెంచినందున విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలన్నారు.

మల్లు రవికి శుభాకాంక్షల వెల్లువ

కడ్తాల్, జనవరి 21: ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన నాగర్‌కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవికి శుభాకాంక్షలు వెల్లు వెత్తుతున్నాయి. ఆదివారం హైదరాబాద్‌లోని మల్లు రవి నివాసంలో ఆయనను టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, రేవంత్ మిత్ర మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆసిఫ్‌అలీ కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సన్మానించారు. ఆయనను కలిసిన వారిలో నియోజక వర్గంలోని వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

మంచాల, జనవరి 21 : 18 ఏండ్లు నిండిన యువతీయువకులు ఓటు హక్కును నమోదు చేయించు కోవాలని తహసీల్దార్ కేకేవీ ప్రసాద్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన ఓటు నమోదు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఓటు నమోదు కోసం ప్రభుత్వం రెండు రోజులపాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.



మంచాలలో ఓటు నమోదు చేయించుకుంటున్న యువతి

రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే చర్యలు

తుర్కయాంజాల్, జనవరి 21 : రేషన్ బియ్యం నిల్వ చేసి, అక్రమ వ్యాపారం చేసేవారిపై కఠిన చర్యలు తప్పవని పౌరసరఫరాల శాఖ ఎన్ ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ రఘునందన్ అన్నారు. ఆదివారం ఆయన తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి సాగర్ రహదారి రాగన్న గూడ వద్ద రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారనే అనుమానంతో పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జనవరి నెలకు సంబంధించిన రేషన్ పంపిణీ ముగుస్తున్న క్రమంలో కొంత మంది ఇంటింటికీ తిరుగుతూ రేషన్ కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తున్నారని అలాంటి వ్యక్తులు పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. రేషన్ బియ్యం సరఫరా చేసే వాహనం నడిపిన వారి లైసెన్స్ రద్దు చేవస్తామని హెచ్చరించారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కరుణాకర్ (ఫైల్)

యాచారం, జనవరి21: బస్సును ద్విచక్ర వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందగా, మరొక యువకుడికి తీవ్రగా యాలయ్యాయి. ఈ ఘటన హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ రామాంజనేయులు కథనం ప్రకారం.. మేడిపల్లి గ్రామానికి చెందిన సిందం భాషయ్య (39), మల్కీ జ్‌గూడ గ్రామానికి చెందిన ఆలంపల్లి కరు ణాకర్(19) ఇద్దరు కలిసి బైక్‌పై ఆదివారం రాత్రి యాచారం నుంచి మేడిపల్లికి వస్తున్నారు. మేడిపల్లి చెరువు అలుగు సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టారు. ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలిస్తుండగా ఆలంపల్లి కరుణాకర్ మార్గమధ్యంలోనే మృతి చెందాడు. భాషయ్యకు తీవ్రగాయాలయ్యాయి. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ ర్యాలీ

మొయినాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మార్వాడీలు

మొయినాబాద్, జనవరి21 : అయోధ్యలో చేపడు తున్న శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్క రించుకుని ఆదివారం మార్వాడీలు మండల కేంద్రం లోని సురభీలో ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. చిన్నారులు శ్రీరాముడి, లక్ష్మణుడు, సీతాదేవి వేషధారణలో ఆకట్టుకున్నారు.

క్రీడలతో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

షాబాద్, జనవరి 21 : క్రీడలతో నైపుణ్యాన్ని పెంపొందించు కోవచ్చని షాబాద్ ఎస్ఐ బాల్‌రాజ్ అన్నారు. మండలంలోని బోడంపహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న బోడంపహాడ్ ప్రీమి యర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ముగి శాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి మల్లేశ్ టీమ్‌కు, ద్వితీయ బహుమతి నరేశ్ టీమ్‌కు ఎస్ఐ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువకులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సాయి చైతన్య యూత్ అధ్యక్షుడు ఇనాయత్, సభ్యులు శ్రీనివాస్, నవీన్, రఘునాథ్‌రెడ్డి, ప్రవీణ్, బందీశ్వర్, రఫీక్, బాల్‌రాజ్, కృష్ణ, రమేశ్ తదితరులున్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ బాల్‌రాజ్

రాయి తగిలి యువకుడి మృతి

మంచాల, జనవరి 21 : రాయి తగిలి యువకుడు మృతి చెందిన ఘటన మంచాల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ రాజు కథనం ప్రకారం.. మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన ఎర్ర సాయి (25) ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో ఆరుట్ల నుంచి మంచాలకు బైక్‌పై వస్తున్నాడు. ఈ క్రమంలో ఆరుట్ల శివారులో రోడ్డుపై ఉన్న రాయిని ఢీకొట్టడంతో కిందపడి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి తండ్రి ఎర్ర లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.